www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 5 మార్చి 2024

5

కాకినాడ

సునీల్ పుట్టిన రోజు వేడుకల్లో రక్తదానం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ చలమల శెట్టి సునీల్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం జెఎన్‌టియు ఎదురుగా గల మైదానంలో ఆయన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు పెద్దఎత్తున వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ అభయ్ బ్లడ్ సెంటర్, రోటరీ బ్లడ్ బ్యాంక్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకుల సిబ్బంది రక్తదాన శిబిరంలో సేవలు అందించారు. సుమారు 200 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి వంగా గీత, ఎంఎల్‌ఎలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబు, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సందిగ్ధం..!

- అధికార పార్టీల్లో కొలిక్కిరాని కొందరి అభ్యర్థుల ఎంపిక
- పొత్తులో మల్లగుల్లాలు పడుతున్న టిడిపి, జనసేన
- ఆశావహులకు తప్పని ఎదురుచూపులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఇంకా పలు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో ఆశావహుల్లో టెన్షన్ కొనసాగుతోంది. టిక్కెట్ ఎవరికి దక్కుతుంది ఎవరికి రాదో అనే ఆందోళన కార్యకర్తల నుంచి కనిపిస్తుంది. కాకినాడ జిల్లాలో వైసిపి నుంచి ఇప్పటి వరకు ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేటల్లో మాత్రమే సిట్టింగ్ ఎంఎల్‌ఎలను పక్కన పెట్టి ఇన్ ఛార్జుల నియామకాలు పూర్తియ్యాయి. తుని నుంచి మంత్రి దాడిశెట్టి రాజా పోటీ చేస్తారని చెబుతున్న ప్పటికీ ఇంకా అధిష్టానం ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయ లేదు. హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దవులూరి దొరబాబు పెద్దాపురం నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటారని ఇటీవల నియోజకవర్గంలో జరిగిన సభలో సిఎం జగన్ ప్రకటించినా అధికారిక ప్రకటన రాలేదు. అలాగే కాకినాడ సిటీ, రూరల్ నియో జకవర్గాల నుంచి సిట్టింగ్ ఎంఎల్‌ఎలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబుల పేర్లను అధిష్టానం ప్రకటిం చలేదు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో సందిగ్ధం నెలకొంది. పిఠా పురంలో ఎంపి వంగా గీతను ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించినా పవన్ కళ్యాణ్ అక్కడ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం నేపథ్యంలో ఆమెను అక్కడ నుంచి తప్పించి ముద్రగడ పద్మనాభంను రంగంలోకి దించుతారనే ప్రచారం సాగుతోంది. ఒక వేళ ముద్రగడ ఇక్కడ బరిలో ఉంటే గీతను కాకినాడ రూరల్ లేదా ప్రత్తిపాడు గానీ, పెద్దాపురం నుంచి గానీ పోటీ చేయించాలనే ఆలోచనలో వైసిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ముద్రగడతో మంతనాలు జరుపుతుండగా కొన్ని నియోజక వర్గాల్లో మార్పులు అనివార్యంగా కనిపిస్తోంది. అందుకే మిగిలిన స్థానాలను ఇంకా ఖరారు చేయలేదని పరిశీలికులు అభిప్రాయ పడుతున్నారు.

ఇదిలావుంటే, టిడిపి జనసేన పొత్తులో భాగంగా జిల్లాలో టిడిపి నుంచి తుని అభ్యర్థిగా యనమల దివ్య, పెద్దాపురంలో సిట్టింగ్ ఎంఎల్‌ఎ చినరాజప్ప, జగ్గంపేట నుంచి మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థిగా పంతం నానాజీలకు మొదటి విడతలో టిక్కెట్లు కేటాయించారు. కాకినాడ సిటీ, ప్రత్తిపాడు, పిఠాపురం ఉమ్మడి అభ్యర్థులు ఎవరనేది ఇంకా స్పష్టత రాలేదు. ఈ స్థానాల్లో అభ్యర్థులను ఎవరెవరిని నిలపాలనేది టిడిపి, జనసేన అధిష్టానాలు తేల్చలేదు. పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతున్నా అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో ద్వారంపూడిని ఢీ కొట్టే బలమైన అభ్యర్థి కోసం టిడిపి అధిష్టానం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇక్కడ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పోటీలో ఉంటారని భావిస్తున్న ప్పటికీ స్పష్టత రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రత్తిపాడు నుంచి వరుపుల సత్యప్రభ పోటీలో ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కాకినాడ పార్లమెంట్ స్థానంపైనా ఉత్కంఠ కొనసాగు తోంది. అధికార పార్టీ నుంచి ఇప్పటికే చలమలశెట్టి సునీల్ పేరు ఖరారు కాగా పొత్తు పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఎవరనేది ఇంకా క్లారిటీ రాలేదు. జనసేనకు కేటాయించే అవకా శం ఉన్నందున సానా సతీష్ బాబు పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్నా సందిగ్ధం వీడడం లేదు.

సహకారం అందేనా...?

జనసేన, టిడిపి పొత్తులో భాగంగా ఇరు పార్టీల నేతలు ఎన్నికల్లో సహకారం అందిం చుకునే అవకాశం చాలా చోట్ల తక్కువగానే కనిపి స్తుంది. జగ్గంపేటలో టిడిపి అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూకి టిక్కెట్ ఖరారు చేయగా అక్కడ జనసేన నుంచి టికెట్ ఆశించి నిరాశ చెందిన పాఠంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని ఇటీవల బహిరంగంగా ప్రకటించారు. అక్కడ జన సేన నుంచి టిడిపికి పూర్తిగా సహకారం లేనట్లే కన్పిస్తోంది. ఇటు పెద్దాపురంలో జనసేన నుంచి టిక్కెట్ ఆశించి భంగపడిన తుమ్మల రామస్వామి తీవ్ర మనస్థాపానికి గురై జనసేన శ్రేణులకు చిన్న రాజప్ప హామీ ఇస్తేనే సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో సిట్టింగ్ ఎంఎల్‌ఎకు జనసేన నుంచి ఎన్నికల్లో ఏ మేరకు సహకారం ఉంటుందనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగానే ఉంది. పిఠాపురంలో టిక్కెట్ ఇంకా ఎవరికి కన్ఫామ్ చేయకపోయినా ఇక్కడ టిడిపి నుంచి ఆశిస్తున్న ఎస్‌విఎస్‌ఎన్ వర్మ కచ్చితంగా తానే పోటీలో ఉంటానని, టిక్కెట్ తనకే దక్కుతుందని ధీమాతో ముందుకు సాగుతున్నారు. అయితే ఈ స్థానాన్ని జనసేనకు కేటాయిస్తారని ప్రచారం జరుగుతున్నా ఇండిపెండెంట్ గా అయినా పోటీలో ఉంటానని వర్మ తన కేడర్‌కు ఇప్పటికే స్పష్టం చేసేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఈ స్థానం నుంచి పోటీ చేయనున్నారని, ఇటీవల ప్రచారం జరుగుతుండగా వర్మ సహకారం ఎంతవరకు ఉం టుంది, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉంటారా లేదా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. అటు కాకినాడ రూరల్‌లో పంతం నానాజీకి టికెట్ కేటాయించగా టిడిపి నుంచి సహకారం అందే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న యానిమేటర్లు

హామీల అమలుకు యానిమేటర్ల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యానిమేటర్లు కలెక్టరేట్ వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లాకు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, విఒఎ సంఘం జిల్లా కార్యదర్శి పోలిశెట్టి మేరీ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 30, 31 తేదీల్లో జరిగిన 36 గంటల దీక్షల సందర్భంగా సెర్ప్ సిఇఒ, ఎండి ఇంతియాజ్ ఇచ్చిన హామీలను అమలు చేయ లేని స్థితిలో రాష్ట్రంలో పాలన సాగుతుందని అన్నారు. ఉద్యోగ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ద్వారా ఐఎఎస్ అధి కారులు తమ రాజకీయ భవిష్యత్తుని గ్యారెంటీ చేసుకుంటున్నారని విమర్శించారు. ఇది ప్రజా స్వామ్యానికి మాయని మచ్చని అన్నారు. తమ డిమాండ్లను అంగీకరించి జిఒను విడుదల చేస్తానన్నా సెర్ప్ సిఇఒ ఇంతియాజ్ నేడు తన పదవికి రాజీనామా చేసి అధికార పార్టీలో చేరి రాజకీయ నాయకుని అవతారం ఎత్తారని ఎద్దేవా చేశారు. యానిమేటర్ల విధులను పక్కన పెట్టి కోళ్ల అమ్మకం, పాల సేకరణ, పండ్లు, కాయగూరలు అమ్మ కం వంటి పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చే వేతనాన్ని సైతం సగం ప్రభుత్వం, మరికొంత సగం సహాయ సంఘాల చెల్లించేలా మెలికపెట్టి సగం వేత నాలను మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రాజకీయ నాయకుల చేస్తున్న అవినీతికి యానిమేటర్లను బలిచేస్తున్నారని విమర్శం చారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని, 3 ఏళ్ళ కాలపరిమితి జిఒను తక్షణం రద్దు చేయాలని, అక్రమంగా తొలహించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉధృత పోరాటానికి విఒఎలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరప పద్మ, తాళ్లరేవు ఈశ్వరి భాయి, రౌతులపూడి రాజు, సత్యవతి, పద్మ, దివిలి మేరీ, ఎం.రామలక్ష్మి పాల్గొన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కరప

మండలంలోని ప్రయివేటు స్కూల్స్‌లో ఒకటో తరగతి నుంచి ఉచితంగా చదివేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఇఒ కెవి.కృష్ణవేణి ఓ ప్రకటనలో తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరానికి విద్యాశాఖ ఏర్పాటు చేసిన cse.ap.gov.in వెబ్‌సైట్ నందు వివరాలను నమోదు చేసుకోవాలని, ఈ వివరాలను గ్రామ సచివాలయం నందు ఉచితంగా నమోదు చేస్తారని తెలిపారు. వివరాలు నమోదు చేసుకున్న వారి నుంచి లాటరి పద్ధతిలో విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన వారి వివరాలను వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుందని, అలాగే ఎంఆర్‌సి నుంచి ఫోన్ ద్వారా తెలియచేస్తారని తెలిపారు. అనాధలు, హెచ్ఐవి ప్రభావిత, వికలాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ కాస్ట్, బలహీన వర్గాలు పిల్లలు, ఆర్థికంగా వెనకబడిన కులాల విద్యార్థులు అర్హులని తెలిపారు.

జగ్గంపేట ఎస్‌హెచ్‌ఒగా ట్రైనీ ఐపిఎస్

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట పోలీస్‌స్టేషన్‌కు ట్రైనింగ్ ఐపిఎస్ నవజ్యోతి మిశ్రాను ఎస్‌హెచ్‌ఒగా విధులు నిర్వర్తించనున్నారు. శిక్షణలో భాగంగా సోమవారం ఆయన జగ్గంపేట ఎస్‌హెచ్‌ఒగా విధుల్లో చేరారు. ఈయన నెల రోజులపాటు ఎస్‌హెచ్‌ఒగా విధులు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ నాగార్జున రాజు జగ్గంపేట స్టేషన్ పరిసర ప్రాంతాలు, స్టేషన్ విధి విధానాలు, రికార్డులు, సిబ్బంది పని తీరును వివరించారు.

రికార్డులను పరిశీలన చేస్తున్న ట్రైనీ ఐపిఎస్ నవజ్యోతి మిశ్రా

ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశిం చారు. కలెక్టరేట్‌లో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జెసి సివి. ప్రవీణ్ ఆదిత్య, జడ్‌పి సిఇఒ ఎ. శ్రీరామచంద్రమూర్తి, డిఆర్ఒ డి.తిప్పేనాయక్, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యలకు సంబంధించిన ఫోటోలను తప్పని సరిగా పరిష్కార నివేదికలకు జతపరచాలని ఆమె తెలిపారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికా రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు. అలాగే నగర పాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 12 మంది స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసిం హారావు, ఎస్ఇ పి.సత్యకుమారి, డిసి గుంటూరు శేఖర్, డిసిపి హరిదాస్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

నేడు హమాలీ కార్మికుల చలో విజయవాడ

ప్రజాశక్తి - సామర్లకోట

డిపో వద్ద ధర్నా చేస్తున్న హమాలీ కార్మికులు

ఈ నెల 5న చలో విజయవాడ కార్యక్రమంలో ఐఎంఎల్ డిపో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, స్థానిక డిపో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదినారాయణ, వి.అప్పలరాజు పిలుపునిచ్చారు. సోమవారం డిపో వద్ద జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ వేతన ఒప్పందం ముగిసి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటికీ చర్చలు ప్రారంభించలేదన్నారు. తక్షణమే ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు బాక్సుకి రూ.10 చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న ఇప్పటికీ పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించలేదని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా కార్మికులకు తక్షణం బీమా వర్తింప చేసి కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. తమ డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, డిమాండ్లు సాధించుకునే అంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి బేవరేజ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో ఉపాధ్యక్షులు విప్పర్తి కొండలరావు, సంఘం గౌరవ అధ్యక్షులు బాలం శ్రీనివాస్, అమలకొండ సోమేశ్, వెన్నెల గోవింద్, పప్పుల సత్తిబాబు, నాళం తిరుమలరావు, శివ, తిరుమలరావు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

జిజిహెచ్‌లో ర్యాలీ చేస్తున్న శానిటేషన్ కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని జిజిహెచ్ శానిటేషన్ వర్కర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్‌ను సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, యూనియన్ అధ్యక్షులు సిహెచ్.విజయ్‌కుమార్ కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించామని, ఐనా అధికారుల్లో కానీ, సంబంధిత కాంట్రాక్టర్ నుంచి కాని స్పందన రాలేదన్నారు. తమకు వేరే గత్యంతరం లేదని, సమ్మెలోకి వెళ్తామని వారు ఆయనకు స్పష్టం చేశారు. దీంతో ఆయన ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ, ఎడిలను పిలిపించి తక్షణమే కాంట్రాక్టర్‌ని రప్పించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తొలుత ఆసుపత్రి మాతా శిశు విభాగం వద్ద నుంచి ఒపి విభాగం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్. వాసు, బి.మంగతాయారు, కృష్ణవేణి, తలుపులమ్మ, చంద్రకళ, కుమారి, అరుణ, రవి, శ్రీకాంత్, వసంత్, కోటి, కామేశ్వరి, భాగ్యవతి, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహణ

ప్రజాశక్తి - జగ్గంపేట

దాతల సహకారంతో గత 13 నెలలుగా అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం మండలంలోని సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచె రాజా ఆర్థిక సాయం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నేతలు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సారథ్యంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో తాను భాగస్వామిని కావడం ఆనందంగా ఉందని దాత కుంచె రాజా అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం అనంతరం తిరిగి అన్న క్యాంటీన్‌లను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, సూరంపాలెం బాలు, కుంచే రామకృష్ణ పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలకు 1,602 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకూ జరిగే 10వ తరగతి పరీక్షలకు 14 ప్రభుత్వ పాఠశాలలు, 14 ప్రయివేటు పాఠశాలలకు చెందిన 1602 మంది విద్యార్థులు హాజరవుతారని మండల విద్యాశాఖ అధికారులు కెఆర్‌కె. చౌదరి, ప్రభాకర్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1091 మంది, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు 411 మంది ఉన్నారన్నారు. వీరిలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 1035 మంది, తెలుగు మీడియం విద్యార్థులు 567 మంది ఉన్నారన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు పట్టణ పరిధిలోని జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, సాగర్ మున్సిపల్ హైస్కూల్, విద్యానిధి పాఠశాల, మండల పరిధిలోని కట్టమూరు, చంద్రమాంపల్లి, రాయభూపాల పట్నం జిల్లా పరిషత్ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహిం చబడతాయన్నారు.

రిఫరల్ ఆస్పత్రిలో నేత్ర, ఎముకల విభాగం

నూతన విభాగాలను ప్రారంభిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి గ్రామ శివారు సీతయ్యమ్మపేటలో రిఫరల్ ఆర్ఐఎస్‌డిటి ఆసుపత్రిలో నేత్ర, ఎముకలు విభాగం యూ నిట్లు ప్రారంభించారు. సోమ వారం సాయంత్రం ఆర్ఐ ఎస్‌డిటి వ్యవస్థాపకులు బ్రూనో మటీనా దంపతులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో పేద ప్రజలకు ఉపయోగపడే ఈ రెండు విభాగాలను ఏర్పాటు చేసిన ట్రస్ట్ సభ్యులను అభినందనీయులన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ స్లెసర్ బాబు మాట్లాడుతూ కత్తిపూడి చుట్టుపక్కల ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి రోగులకు అందుబాటులో లేని నేత్ర, ఎముకలు విభాగాలను ఏర్పాటు చేయాలనేది తన చిరకాల స్వప్నమన్నారు. భవిష్యత్తులో సాంకేతికంగా కొత్త కొత్త యూనిట్లు సమకూర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఆర్.ప్రవీణ్ దాస్, మేనేజర్ కేశవరావు, ప్రసాద్, తాతారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



28న రత్నగిరిపై ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపన

ప్రజాశక్తి - అన్నవరం

ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఇఒ

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ కె.రామచంద్రమోహన్ తెలిపారు. సోమ వారం ఇంజనీరింగ్ అధికారులు ప్రధాన ఆలయం వద్ద ఉన్న పరిస్థితులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ దాత అశోక్ కుమార్ రెడ్డి సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో దేవతా వృక్షానికి సంబంధించిన ధ్వజస్తంభానికి బంగారు తాపడం తయారుచేసి అందించేం దుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ధ్వజ స్తంభాన్ని పాత ధ్వజ స్తంభం స్థానంలో ప్రతిష్ట చేసేందుకు గల సాధ్య సాధ్యాలను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారని చెప్పారు. వైదిక కమిటీ సూచనలు మేరకు ఈనెల 28న పాత ధ్వజస్తంభాన్ని తొలగించడానికి సంప్రోక్షణ కార్యక్రమం, వైదిక పూజలు అనంతరం ఈ నూతన ధ్వజ స్తంభాన్ని పునఃప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో దేవదాయ శాఖ జోనల్ సిఇ జివిఆర్.శేఖర్, శిల్పి శ్రీనివాసచారి, దేవస్థానం డిప్యూటీ ఇంజనీర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ వెలికి తీత కారణంగా నష్టపో తున్న మత్స్యకారులకు నష్ట పరిహారం అందించా లని సోమవారం అఖిల పక్షం కలెక్టర్ కృతికా శు క్లాకు వినతిపత్రం అంద చేసింది. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు తాటిపాక మధు, టిడిపి నగర అధ్యక్షులు వీరేంద్ర, తుమ్మలపల్లి బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లిపూడి రామచం ద్రమూర్తి, జనసేన నాయకులు సుంకర సురేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణ మోహన్, ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కెజి బేసిన్‌లో వెలికితీస్తున్న చమురులో 12వ ఆర్థిక సంఘం ఆదేశాలకు అనుగు ణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 50 శాతం వాటా ఇవ్వాల్సివుందన్నారు. గ్యాస్ వెలికి తీత కారణంగా వేట నిషేధానికి గురై నష్ట పోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కాకినాడ ప్రజలకు అతి తక్కువ ధరకు ఇంటింటా గ్యాస్ సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకార కుటుం బాలకు న్యాయం చేయకపోయినా, ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన వాటా దక్కక పోయినా పైపులైను పనులు ప్రారంభం కాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ...మంలో ఎపి మత్స్యకార సంఘం జెఎసి చైర్మన్ సైకం రాజశేఖర్, పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, తాళ్లూరి రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, టిఎన్‌టియుసి నాయకులు గదుల సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

సర్వహక్కులతో పట్టాల రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - పెద్దాపురం

నవరత్నాలు ఇళ్ల పథకంలో మంజూరైన ఇళ్లకు పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి సర్వ హక్కులతో లబ్ధిదారులకు అంద జేస్తున్నట్లు పెద్దాపురం నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. సోమవారం మండలంలోని తాటిపర్తిలో ఉప సర్పంచ్ గోపు మురళి అధ్యక్షతన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, మండల ఉపాధ్యక్షులు ఎం.రాజా, జి.నారాయణమూర్తి, ఎం.రంగనాయకులు, బి.అబ్బాయి, ఎన్.రాజబాబు, తలారి దొరబాబు, గోపు నల్ల బాబు, గోవిందు, సుందర్ రెడ్డి రాజు, కన్నయ్య పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం మల్లాయిపాలెంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదపట్నంకు చెందిన రాయుడు దుర్గా ప్రసాద్ (19) సోమవారం మృతి చెందినట్టు నగరం ఎస్ఐ పి.సురేశ్ తెలిపారు. బైకుపై వస్తున్న దుర్గా ప్రసాద్‌ను ఆదివారం రాత్రి ఇటుకల లోడుతో వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో గాయపడ్డాడు.జ చికిత్స కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించరని తెలిపారు.

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - కడియం

మండలంలో బుర్రిలంకలో సారా అమ్ముతున్న తీగిరెడ్డి నాగేశ్వరావును అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. అతని నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుని న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు. మండలంలో నాటుసారా అమ్మినా, తయారు చేసిన వారి వివరాలు తెలియజేయాలని ప్రజలకు సూచించారు,. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

గంజాయిని పరిశీలిస్తున్న ఎస్ఐ నాగరాజు

16 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- గోకవరం

16 కేజీల గంజాయిని స్వాధీనం, ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పి జగదీష్, నార్త్ జోన్ డిఎస్పి శ్రీనివాసుల ఆదేశాల మేరకు కోరుకొండ సిఐ నాగమురళి పర్యవేక్షణలో గోకవరం ఎస్ఐ నాగరాజు సిబ్బందితో సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి శివారు 8 ప్లాస్టిక్ సంచుల్లో గంజాయిని రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఒడిశాకు చెందిన అక్షయ్ రైటా, జిబిట్ రైటా అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి 16 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.80వేలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ దాడిలో గోకవరం పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- జగ్గంపేట

జగ్గంపేట పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. గోకవరం మండలం కామరాజుపేటకు చెందిన బాలిక జగ్గంపేట మండలం జె.కొత్తూరులో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. జగ్గంపేటలోని ఓ ప్రయివేటు కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఒకటో తేదీన బాలిక అదృశ్యమైంది. దీంతో ఆమె తండ్రి జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కామరాజు పేటకు చెందిన ఇంటర్ చదువుతున్న యువకునిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో బాలిక యువకునితో వెళ్లినట్టు గుర్తించారు. అతని తల్లిదండ్రులను, విద్యార్థి స్నేహితులను విచారణ నిమిత్తం జగ్గంపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి రెండు రోజుల నుంచి విచారణ చేస్తున్నారు. అందులో ఒక విద్యార్థికి ఇంటర్ పరీక్షలు ఉండడంతో పరీక్ష రాసి తిరిగి పోలీస్ స్టేషన్‌కి రావాల్సిందిగా సూచించారు. దీనికి బాలిక తండ్రి నిరాకరించాడు. విచారణ సరిగా జరగట్లేదని మనస్థాపానికి గురైన బాలిక తండ్రి పోలీస్ స్టేషన్ వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపిపి సునీత, ఇతరులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీలోని పెంకెవారిపేట కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నిర్మించనున్నట్లు సిసి రోడ్డుకు రూ.4 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిట్టూరి చలపతి, రాయుడు గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు నున్న శంకర నారాయణ, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని ఇంద్రపాలేం గ్రామంలో ఎంఎల్ఎ కురసాల కన్నబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాల పంపిణీ జరిగింది. శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో 1800 లబ్ధిదారులకు, చీడిగ గ్రామానికి చెందిన సుమారు 560 మందికి రిజిస్ట్రేషన్ ఇళ్ళ పట్టాలను అందించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ పేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోపిశెట్టి పద్మజ, తహశీల్దార్ విజయప్రసాద్, వైసిపి నాయకులు ఆంబోతుల రాంబాబు, కొప్పిశెట్టి గణేష్, చీమకుర్తి కిషోర్ కుమార్, గీసాల వీరబాబు, పెంకే రాఘవులు పాల్గొన్నారు.

వరుపుల రాజా సేవలు మరువలేనివి

వరుపుల రాజా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చినరాజప్ప

ప్రజాశక్తి - ఏలేశ్వరం

డిసిసిబి మాజీ చైర్మన్ కీర్తిశేషులు వరుపుల రాజా సేవలు మరువలేనివని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రాజా రాజా ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభకు ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్న రాజప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాదిగా మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించారని, జాబ్ మేళాల ద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత వరుపుల రాజాకే దక్కుతుందని కొనియాడారు. ప్రజల మనసులు దోచుకున్న వరుపుల రాజా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సుజయ్ కృష్ణరంగారావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యనమల కృష్ణుడు సుంకర పావని, సాన సతీష్, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, కొమ్ముల కన్నబాబు పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

లబ్ధిదారునికి పట్టాను అందిస్తున్న తోట నరసింహం

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక ఎంపిడి కార్యాలయం వద్ద సోమవారం నవరత్నాలు పథకంలో భాగంగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లతో కూడిన పట్టాలను జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నరసింహం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హులను గుర్తించి రిజిస్ట్రేషన్లు చేసి పట్టాలు ఇస్తున్న సిఎం వైఎస్ జగన్ మాత్రమేనని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సిఎంగా ఎన్నుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 990 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగల్ల దొర బాబు, వైస్ ఎంపిపి బి.వెంకటలక్ష్మి, రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల రామ కృష్ణ, తాళ్లూరి మధుకుమార్, పాలచర్ల వెంకన్న చౌదరి, ఎంపిడిఒ హనుమంతరావు, తహశీల్దార్ చిరంజీవి, డిటి దివ్యభారతి, ఇఒపిఆర్‌డి మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే సూరంపాలెంలో వైసిపి నాయకులు కుంచే చినబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కుంచే చినబాబు తండ్రి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్షలు రాసుకునేందుకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల అబ్బులు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, తాళ్లూరి మధు కుమార్, ఒబిన్ని వీరబాబు, సానిపిని తారకం, పోకల సుబ్బారావు, అధిక సంఖ్యలో మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

తాబేళ్ల సంరక్షణ అందరి బాధ్యత

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పర్యావరణ సమతుల్యతకు సహకరించే తాబేళ్ళ సంరక్షణ అందరి బాధ్యత అని ఇన్‌ఛార్జ్ డిఎఫ్ఒ డి.ఆశా కిరణ్, సబ్ డిఎఫ్ఒ టి.అనూష పిలుపునిచ్చారు. కోరంగిలోని బయోడైవర్సిటీ కేంద్రంలో తాబేళ్ళ సంరక్షణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి బండి రాజశేఖర్, బయాలజిస్ట్ డి.మహేష్ బాబు, రిసోర్స్ పర్సన్ ప్రణీత తదితరులు పలు విషయాలపై అవగా హన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, శబ్ద కాలుష్యం వల్ల తాబేళ్ళకు హాని కలుగుతుందన్నారు. మత్స్యకారులు వేట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మత్స్య శాఖ అధికారి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ ఎస్-ఎస్ఆర్.వరప్రసాదరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎం.నాగార్జున, గౌతమ్ వరప్రసాద్, కస్టమ్స్, మెరైన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నష్ట పరిహారం కోసం వినతి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో చమురు, గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్ట పరిహారాన్ని ఇవ్వాలని వైసిపి ప్రజాప్రతినిధులు కోరారు. స్థానిక ఎంఎస్ఎన్ చార్టిస్ నుంచి ఎంపి వంగా గీత, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మత్స్యకారులతో కలిసి ర్యాలీగా ఒఎన్‌జిసి కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్యాస్ వెలికితీత వల్ల మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని, కావున ఒఎన్‌జిసి సంస్థ సంబంధిత మత్స్యకారులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ నారాయణరావు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఒ నారాయణరావు సూచించారు. సోమవారం వివిఎస్ విద్యా సంస్థలకు చెందిన డిగ్రీ విద్యార్థులకు స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఓటు హక్కుని ప్రతీఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పచ్చదనం ద్వారానే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పచ్చదనం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని ఎన్ఎస్ఎస్ పిఒ మేడిశెట్టి తాతాజీ అన్నారు. మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -5 ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ కాలనీలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం సోమవారానికి 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 'వనం - మనం' ఉపయోగాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం ద్వారానే జీవవైవిధ్యం సాధ్యమవుతుందన్నారు. చెట్లు పెంచడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన గాలి లభ్యమవుతుందన్నారు. శ్వాస సంబంధమైన వ్యాధులు నివారించబడతాయన్నారు.

6 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక కుమార రామ భీమేశ్వర ఆలయంలో ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకూ మహా శివరాత్రి ఉత్సవాలు జరగనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠం తెలిపారు. స్థానికంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 6వ తేదీ ఉదయం 9.25 గంటలకు విఘ్నేశ్వర పూజ, అంకురా ర్పనతో మహ శివరాత్రి పూజలు ప్రారంభిస్తుండగా అదే రోజు రాత్రి 9.20 గంటలకు స్వామివారి కళ్యాణ పూజలు జరగనున్నట్టు చెప్పారు. అలాగే 7వ తేదీన అభిషేకం, కుంకుమార్చనలు, సాయంత్రం నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించనున్నట్టు చెప్పారు. 8న మహా శివరాత్రి పర్వదినం కావడంతో తెల్లవారు జాము ఒంటిగంట నుంచి స్వామివారి మూల విరాట్ నందు అభిషేక పూజలు జరగనున్నట్టు చెప్పారు. అలాగే రాత్రి 10గంటల నుంచి స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లింగోద్భావ కాల పూజ, పిఠాపురం రాజా వారి గోత్ర నామాలతో నిర్వహించ నున్నటు చెప్పారు. అలాగే 9న మధ్యాహ్నం 3.20 గంటల నుంచి స్వామి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 10న త్రిసూల స్నానం, తీర్థపు సేవ నిర్వహించ నున్నట్టు చెప్పారు. 11వ తేదీ రాత్రి 7.45 గంటల నుంచి పుష్ప యోగోత్సవం పూజలు జరుగుతాయని తెలిపారు. ఆలయంలో ప్రతీరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, సేవా కార్యక్రమాలు, భారీ బందోబస్తు, స్వచ్ఛంద సంస్థల సేవలు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఈ ఉత్స వాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పవన్‌తోనే ప్రయాణం

సమావేశంలో మాట్లాడుతున్న బాలు

ప్రజాశక్తి - గండేపల్లి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే తమ ప్రయాణాన్ని సాగిసామని మండలానికి చెందిన పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. మండలం మల్లేపల్లిలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి, సూరంపాలెం గ్రామ ఉప సర్పంచ్ సూరంపాలెం బాలు ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తల సమావేశం సోమ వారం జరిగింది. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి ఎంతోమంది నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మన స్థానానికి గురయ్యారని, అయితే రెండురోజుల్లోనే సర్ధుకుపోయి తాడేపల్లిగూడెం సభను విజయవంతం చేశారని అన్నారు. మండలంలో పాటంశెట్టి సూర్య చంద్ర 6 సంవత్స రాలుగా పార్టీ కోసం కష్టపడ్డారని, అయితే టిక్కెట్టు కేటాయించకపోవడంతో దీక్ష చేపట్టి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారని అన్నారు. అయితే ఆదివారం రాజపూడిలో నిర్వహించిన సమావేశంలో జనసేన కార్యకర్తలు పార్టీలోనే కొనసాగాలని సూచించారని, అయితే వారి అభిప్రాయాలను పక్కన పెట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించడం సరికాదన్నారు. అందుకే తామంతా పవన్ కళ్యాణ్ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి - రౌతులపూడి

కీర్తిశేషులు, డిసిసిబి మాజీ చైర్మన్ వరుపుల రాజా ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, గంట గోపి, సిబిఎన్ ఆర్మీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఈ కారక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పైల సాంబశివరావు, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, యామల సురేష్, చింతకాయల రాజు, వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన సదస్సులో అధికారులు, అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - సామర్లకోట

18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలో సర్పంచ్ మార్ని నాగమణి అధ్యక్షతన ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏ.రేణుకాదేవి, ఎం.దుర్గ, పి.హిమ, నాగబిందు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం.
- డోర్ నెం.6-7-21/8, ఫస్ట్‌ఫ్లోర్, సాయికాంప్లెక్స్, వివేక జూ॥ కాలేజి ఎదురు, బాలాజీరోడ్డు, తుని - 533401. ఫోన్: 9121068612

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1,578.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

పెద్దాపురం పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఒ.సి. నెం. 108/2022-E1, తేది.04-03-2024

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 1 పనిని, MP-Lads నిధులతో 2 పనులు, సాధారణ నిధులతో 12 పనులను మొత్తం రూ. 41,59,400/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్) : ది.02-03-2024 తేదీ సాయంత్రం 10.00 గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది : ది.06-03-2024 తేదీ ఉదయం 11.30 గం॥ల వరకు

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

సం/- **కమిషనరు**
పెద్దాపురం పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, మలికిపురం
టెండరు ప్రకటన
రి.క. నెం.8/2024 తేది.04-03-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, మలికిపురం గ్రామపంచాయతీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 20-03-2024 సం॥రం తేదీ బుధవారం మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	పబ్లిక్ హెల్త్ సామాగ్రి	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
2	స్టేషనరీ	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
3	బుక్స్ & ఫారమ్స్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
4	వీధి లైట్లు రిపేరియర్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
5	ఆర్.డబ్ల్యు.యస్. పైపులైను విడిభాగములు	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **గెడ్డం రాజ్యలక్ష్మి**
సర్పంచ్, గ్రామపంచాయితీ, మలికిపురం

సం/- **బి.హరి,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మలికిపురం

యానాం వార్తలు

భూమి పూజలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమి పూజ చేశారు. ఆది ద్రావిడ సంక్షేమ శాఖ, ఎంఎల్ఎ నిధులు సుమారు రూ.1.55 కోట్ల వ్యయంతో త్యాగరాయ వీధి, బెజవాడ గార్డెన్స్, మెట్టకూరు ఆది ఆంధ్ర పేట, నవాజ్ గార్డెన్స్, రాజరాజేశ్వరి నగర్, వాసవి నగర్, చెల్లి గార్డెన్, ధరియాల తిప్ప గ్రామాల్లో రోడ్లు, డ్రైయినేజీలు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మహిళలు తమ సమస్యలను ఎంఎల్ఎకి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, చెల్లి గోపీనాథ్, ఆదినారాయణ, కాంట్రాక్టర్లు గాలి వీరభద్రరావు, బండారు సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళాలో 60 మంది హాజరు కాగా 32 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ తెలిపారు. రాబోయే మూడు నెలల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించుటకు ఆయా కంపెనీలు సమ్మతించాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఓరియంట్ ఎలక్ట్రానిక్స్, ప్రీమియర్ ఎనర్జి ప్రయివేట్ లిమిటెడ్, జిఆర్ అసోసియేట్స్, రుచిత అసోసియేట్, హైదరాబాద్ ఏజెన్సీలు పాల్గొన్నాయి.

రెండు రోజుల్లో ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో వివిధ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని ఎన్నికల అధికారి మునిస్వామి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో యానాం నియోజకవర్గంలో ఎన్నికల నియమావళి అమలులోకి రానున్నదని ఈ నేపథ్యంలో ప్రజలందరూ తమ తమ నివాసాలు, షాపులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని లేనియెడల వాటిని ప్రభుత్వ సిబ్బంది తొలగించి దాని నిమిత్తం అయ్యే ఖర్చును సంబంధిత వ్యక్తుల నుంచి లేదా సంస్థల నుంచి వసూలు చేస్తామన్నారు. తొలగించిన సామాగ్రిని వారికి తిరిగి ఇవ్వడం జరగదన్నారు. ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రి॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 46/2021 OS 2/2014

DHR : శ్రీ వంగా వెంకటరమణ, తండ్రి : పోచయ్య, హిందూ, వయస్సు 58 సం॥, వ్యాపారం, డి.నెం.6-10-7, నంగాలమ్మ గుడి వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

Vs

శ్రీ యిమ్మిడి పల్లంరాజు, తండ్రి : సత్యనారాయణ, వయస్సు 45 సం॥, హిందూ, పురుషుడు, వ్యాపారం, డి.నెం.4-4-12, తాడిమళ్ల, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

యీ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు EP షెడ్యూలు యిస్థిహరులు దాఖలా JDR స్థిరాస్తిని **ది.11-03-2024వ తేదీన ఉదయం గం॥10.30 ల నుండి** పై కోర్టు వారి యెదుట వేలం వేయుదురు గాన కావలసినవారు పాడుకొనవచ్చును. మిగిలిన వివరములు పై కోర్టు నాజరు గారి వద్ద గాని లేక DHR తరపు Advocate గారి వద్ద గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

East Godavari District, Nidadavole Sub Registry, Nidadavole Mandal, Tadimalla Grama Panchayati Area, Tadimalla Village, an extent of Ac.0.35 cents spread in R.S.No.275, an extent of Ac.0.33 cents spread in R.S.No.276, extent of Ac.0.32 cents spread in R.S.No.278, Total comes an extent of Ac.1.00 cents. **Bounded by : East :** Land of Nijampudi Srinivas, **South :** Land of Rantu Surayya, **West :** Puntha, **North :** Land of Nijampudi Srinivas.

DHR Value : Rs.8,00,000.00
Amina Value : Rs.10,00,000.00
వేలం తేదీ : 11-03-2024
P.Venkanna Babu, B.Com, B.L., Advocate,
Nidadavole, E.G.Dist., Cell : 93476 26143

వేలం ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 86 / 2018
ఓ.ఎస్.నెం.169 / 2012

డి. హెచ్ఆర్: ఆచంట వసంత రాయుడు
జే.డిఆర్.: కంచుమర్తి వీరబాబు

జే.డిఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.21-03-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లగాయతు వేలం వేయబడును. కావున పాడదలచిన వారు వేలం షరతులు పై కోర్టులో గాని, డిక్రి హెూల్డర్ తరపు అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకుని వేలం పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా - సామర్లకోట సబు రిజిస్ట్రి - పెద్దాపురం మండలం - చినబ్రహ్మదేవం గ్రామ పంచాయతి - చినబ్రహ్మదేవం గ్రామం - స.నెం. 126 - దగ్గర డోరు నెం.3-2 - పాత రామాలయం వీధి - 60 చ॥గ॥ ఖాళీ స్థలంకు హద్దులు:

తూర్పు: అ.10 లు కంచుమర్తి వీరబాబు గారి మిగిలిన స్థలం. **దక్షిణం:** అ.54 లు కంచుమర్తి సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి శివ గారి ఖాళీ స్థలం కొంత. **పడమర:** అ.10 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం. **ఉత్తరం:** అ.54 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి వీరబాబు గారి ఖాళీ స్థలం కొంత మేర.

డి. హెచ్ఆర్. విలువ : రూ.50,000/-
జే.డిఆర్. విలువ : ఇవ్వలేదు
ఎఫ్.ఎ. విలువ .: రూ.1,00,000

దేవేంద్ర కుమార్ (జైన్)
డిక్రి హెూల్డర్ తరపు అడ్వకేట్,
పెద్దాపురం, సెల్:9848481071